విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, నవంబర్ 2023

కృష్ణా జలాల పున సమీక్షపై తిరుగుబాటు తప్పదు

- అప్పర్‌భద్రకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం రూ.5300 కోట్లు కేటాయించడం సిగ్గుచేటు
- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం: కృష్ణా జలాల పున సమీక్షపై ప్రజా తిరుగుబాటు తప్పదని, తెలంగాణ ఎన్నికల కోసమే బిజెపి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక సిపిఐ ఆఫీసులో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, గిరిజన సమాఖ్య నాయకులు రామాంజనేయులు పట్టణ కార్యదర్శి ఓంకార్, బ్రహ్మసముద్రం, సెట్టూరు మండల మండల కార్యదర్శిలు నాగరాజు నాయక్, జయరాములు, ఏఐఎస్ఎఫ్ హనుమం తుతో కలిసి గోడపత్రికలు విడుదల చేసి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపైన, ఆంధ్రప్రదేశ్‌లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఈనెల 20, 21 తేదీలలో విజయవాడలో 30 గంటల దీక్షలు చేపడుతామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రిబ్యునల్ 811 టిఎంసిలు కేటాయించిందని ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పజెప్పిందని దీనిపై సుప్రీం కోర్టులో కేసులు ఉన్నాయని, అయినా తెలంగాణ ఎన్నికల కోసం బీజేపీ మళ్లీ తెరపైకి తెచ్చిందని, దీనివల్ల కృష్ణ డెల్టా, రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దాదాపు 30 లక్షల ఎకరాలు బీడు భూమిగా మారే అవకాశం ఉందన్నారు. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్‌భద్రకు బిజెపి ప్రభుత్వం రూ.5300 కోట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం చేస్తున్నప్పటికీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క మాట మాట్లాడకపోవడం దుర్మార్గం అన్నారు. వైసీపీ బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. జీడిపల్లి నుండి కుందుర్పి బ్రాంచ్ కెనాలను కలుపుతూ 114 చెరువులకు నీళ్లు తీసుకెళ్లే ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, ప్రభుత్వం చేతులు దులుపు కున్నదని, తక్షణం జిల్లా వ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంటలు వేయని రైతులకు ఎకరాకు రూ.15 వేల నష్టపరిహారం ఇవ్వాలని హార్టికల్చర్, అగ్రికల్చర్ రైతులకు పంటల వారీగా నష్టపరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ పనిని కల్పించి వలసలను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు మంత్రులు బస్సు యాత్రలు ఆపి కరువు యాత్రలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు ఈరన్న, సల్లవుద్దీన్, నబి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

విశాలాంధ్ర–ఉరవకొండ: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉరవకొండ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం మొదలగు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి వై.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలనేది లక్ష్యమన్నారు. విజేతలకు గ్రంథా లయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా 20వ తేదీ బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

శింగనమల కేజీబీవీ ఎస్ఓపై ఎస్పీడీ ఆగ్రహం

- జెడ్పీ హైస్కూల్ హెచ్ఎంపై అసహనం వ్యక్తం

విశాలాంధ్ర–శింగనమల: సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం మధ్యాహ్నం శింగనమలలో కేజీబీవీని, ఆకస్మికంగా తనిఖీ చేశారు, రికార్డులు సరిగా లేకపోవడంతో ఎస్పీడీ అసహనం వ్యక్తం చేశారు, భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా లేకపోవడంతోపూర్తిగా ముద్దగా ఉండడంతో ఎందుకు ఇలా ముద్దగా చేశారని, విద్యార్థినిలు ఏ విధంగా తింటారని ఎస్ఓను ప్రశ్నించారు. ఆమె రెగ్యులర్ వర్కర్లు రాలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించగా పనిచేయకపోవడంతో ఎందుకు పనిచేయలేదని ప్రశ్నించారు, అదేవిధంగా స్టోర్ రూమ్‌ను పరిశీలించగా అక్కడ వంకాయలు కూరగాయలు నాణ్యతగా లేకపోవడంతో ఎస్ఓను ప్రశ్నించారు, ఇక్కడ సిబ్బంది సమస్య ఉందని నేనే ఉద్యోగానికి రాజీనామా చేయాలని అనుకుంటున్నానని నిర్లక్ష్యంగా ఎస్పిడికి సమాధానం చెప్పడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, నువ్వు రాజీనామా చేయాలనుకుంటే చెయ్ ఎందుకు నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు, మీ ప్లేస్‌లో కొత్తవారిని రిక్రూట్ చేసుకుంటామని మండిపడ్డారు. వీటితో పాటు పనిలోపాలను గుర్తించారు, అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. మళ్లీ నెల తర్వాత వస్తానని అప్పటిలోపు లోపాలు సరిదిద్దుకోవాలని ఎస్ఓను ఆదేశించారు. కేజీబీవీలో అరకొర కడుపులకు అన్నం పెడుతూ ఎవరైనా లోపలి విషయాలు బయటకు చెబితే టీసీ ఇచ్చి పంపుతానని హుకూం జారీ చేస్తున్నారని, విద్యార్థినులను బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు, అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీచేశారు. సమయం మించిన విద్యార్థులు తరగతి గదుల బయట తిరుగుతుండాన్ని గమనించి పిలిచి ఎందుకు బయట తిరుగుతున్నారని ప్రశ్నించడంతో టీచర్ సెలవు పెట్టిందన్నారు. ఎస్పిడి హాజరు పట్టికను పరిశీలించి ఎక్కువమంది సెలవులో ఉండడాన్ని గమనించి అందరికీ ఒకేసారి లీవులు మంజూరు చేయడాన్ని తప్పు పట్టారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారంతో నిండి ఉండడాన్ని గమనించి ఉపాధ్యాయుల పై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవా ల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆయన వెంట ఏఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి. సీఎమ్ఓ వేణుగోపాల్. ఎంఈఓ నరసింహా రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి..

- ఐక్యరాజ్య సమితి చొరవ చూపాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్
- సీపీఐ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలో నిరసన

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం: పాలస్తీనాపై ఇజ్రాయిల్ గత 40 రోజుల నుండి దాడులు నిర్వహిస్తూ సామాన్య ప్రజలను పొట్టన పెట్టుకొని మారణ హెూమాన్ని సృష్టిస్తోందని, ఇజ్రాయిల్ దాడులు నిలుపుదల చేయాలని, శుక్ర వారం కళ్యాణ దుర్గం పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ హాజరై మాట్లాడారు, అన్ని పార్టీల నాయకులు అజెండాలు పక్కనపెట్టి ఏకమై ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు, ఈ నిరసన కార్యక్రమంలో చిన్నపిల్లలు కూడా పాల్గొనడం శుభపరిణామమన్నారు, ఐక్యరాజ్యసమితిలో 193ప్రపంచ దేశాలుంటే120 దేశాలు పాలస్తీ నాకు మద్దతిస్తూ ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తున్నాయన్నారు, ఇజ్రాయిల్ మారణ హెూమంలో వేల సంఖ్యలో అనేకమంది ప్రజలు హతులయ్యారని, ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుంటున్న కూడా ఇజ్రాయిల్ వదలకుండా టెర్రరిస్టులున్నారన్న నెపంతో ఆస్పత్రులపై, పాఠశాలలపై,మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారని ఈ మారణ హెూమంలో పిల్లలతో సహా మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి వెంటనే చొరవ తీసుకొని దాడులను నిలుపుదల చేయాలని కోరారు

19న ఉరవకొండలో ఖోఖో జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర–ఉరవకొండ: జిల్లా స్థాయి ఖోఖో పురుషులు,మహిళల సీనియర్ జట్టును అలాగే. సబ్ జూనియర్స్ బాల మరియు బాలికలు జట్లను ఈనెల 19వ తేదీన ఉరవకొండ లోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఎంపిక చేయనున్నట్లు అనంతపురం జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రెటరీ ఎం.నిరంజన్ రెడ్డి,అనంతపురం జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. భీమారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు. సబ్ జూనియర్స్ 01/01/2010 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులు అని ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 26 నుంచి 28 వరకు గుంటూరు జిల్లా నరసరావుపేట నగరంలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పురుషులు మహిళల రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలు డిసెంబర్ 8 నుంచి 10 వరకు ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరుగుతాయన్నారు. 9966117447, 9493360686, నంబర్లకు సంప్రదించాలన్నారు.

వివాహానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర–శింగనమల: మండలంలోని తరిమెల గ్రామంలో నివాసముం టున్న తప్పెట సమ్మెట్ల అశ్వర్థమ్మ తప్పెట సమ్మెల సుంకన్న కుమార్తె కుళ్లాయమ్మ వివాహానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుం బాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

జగన్ పాలన దేశానికి ఆదర్శం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర– ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఉరవకొండ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ–4వ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సివివినగర్ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన, ఖర్చు చేసిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు జగన్ పథకాలను అమలుకు ఉత్సాహం చూపుతున్నాయని తెలిపారు. ఒక్క సచివాలయం–4 పరిధిలోనే ప్రజలకు దాదాపు రూ.50 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని చెప్పారు. రాష్ట్రానికి జగనే ఎందుకు అవసరమో తెలిపే బుక్లెట్‌లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

జగనన్న విద్యా దీవెన జాయింట్ అకౌంట్లకు 24వ తేదీ గడువు : కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జగనన్న విద్యా దీవెన పథకం కింద విద్యార్థులు, తల్లిదండ్రుల జాయింట్ అకౌంట్ తెరిచే ప్రక్రియను ఈనెల 24వ తేదీలోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న విద్యా దీవెన పథకం కింద విద్యార్థులు, తల్లిదండ్రుల జాయింట్ అకౌంట్ తెరిచే ప్రక్రియపై నిర్వహించిన సమావేశం లో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎల్డిఎం సత్యరాజ్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయండి..

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ సూచించారు. శుక్రవారం ఆయన అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సమస్యలతో వచ్చిన పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. ఆస్తి పంపకం విషయంలో తమ కొడుకు ఇబ్బంది పెడుతున్నాడని ఓ వృద్ధ దంపతులు ఎస్పీ దృష్టికి తెచ్చారు. విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్‌ను ఆదేశించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే మహిళలు, పిల్లలు, వృద్ధులు, తదితర పిటీషనర్ల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. రెగ్యులర్ కౌన్సెలింగ్‌లో భాగంగా పోలీసుస్టేషన్‌కు పిలిపించి ట్రబుల్ మాంగర్స్‌తో మాట్లాడారు. సమస్యలు సృష్టించకుండా బుద్ధిగా జీవించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి బుద్ధులుచెప్పారు. రికార్డులను తనిఖీ చేశారు శివారు కాలనీలలో గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. త్రీటౌన్ సి.ఐ ధరణీకిశోర్ ఉన్నారు.

కృష్ణ జలాల పునః పంపిణీ ఆంధ్రప్రదేశ్‌కు నష్టం

విశాలాంధ్ర–ఉరవకొండ: కృష్ణా జలాల పునః పంపిణీ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం కలిగిస్తుందని ఉరవకొండ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి జే.మల్లికార్జున సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్ పార్టీ నాయకులు సుల్తాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండలో విజయవాడలో ఈనెల 20, 21 తేదీలలో కృష్ణాజిల్లా పునః పంపిణీ గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న 30 గంటల నిరాహార దీక్షకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా జనాలను పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడాని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలిగిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం వీటిపై స్పందించకుండా మౌనం వహించడం శోచనీయం అన్నారు. జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అన్ని మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చక్రధర్ చెన్నారాయుడు పాల్గొన్నారు.

జనసేన–టిడిపి నాయకులు కలసికట్టుగా పనిచేయాలి

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ ఇంచార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన, టిడిపి పార్టీ అధ్యక్షుల, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జనసేనా–తెలుగు దేశం పార్టీల సమన్వయం చేస్తూ రాబోయే 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే విధంగా కలిసికట్టుగా పని చేయడానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.నరసింహ ఆచారి,

మహిళా కో–ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభించిన విశాల ఫెర్రర్..

విశాలాంధ్ర–కూడేరు: మండల కేంద్రంలోని బాలురహాస్టల్ ఎదురుగా ఉన్న హాల్‌లో శుక్రవారం మహిళా కో–ఆపరేటివ్ సొసైటీ బ్యాంకును ఆర్‌డీటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ మహిళా కో–ఆపరేటివ్ బ్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు. ఆర్థికంగా ఎదిగి కుటుంబంతో పాటు సమాజ సేవకు కూడా తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా గల సిడిసి సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిరండి

విశాలాంధ్ర–కూడేరు: కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్, ఎంఎంఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా హాజరవుతారని, ప్రతి ఒక్కరూ టైం మెయింటైన్ చేస్తూ నల్లప్యాంటు తెల్ల షర్టు డ్రెస్ కోడ్ తప్పకుండా పాటించి మన సత్తా నిరూపించుకునే రోజులు వచ్చాయని తెలిపారు. వీహెచ్పీఎస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, బీసీ సంఘం ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

ప్రసూతి విభాగంలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

ప్రారంభించిన ఎంపీ తలారి రంగయ్య

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అనంతపురంలోని ప్రసూతి, గర్భకోశ వ్యాధుల విభాగము లో సుమారు 20 లక్షల ఎంపీ నిధులతో నూతన ఆపరేషన్ థియేటర్ ను ఎంపీ తలారి రంగయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీద్ సలీం, హాజరయ్యారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు ఆధ్వర్యంలో, గైనకాలజీ హెచ్‌ఓడి డాక్టర్ శంషాద్ బేగం అధ్యక్షతన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విభాగంలో ప్రతిరోజు సుమారు 300 నుంచి 400 మంది ఓపి సేవలు పొందుతున్నారు. నెలకు దాదాపు 1000 మందికి ఇన్ పేషెంట్ విభాగంలో చికిత్స అందించటం జరుగుతుందన్నారు. ప్రతి నెలా దాదాపు 750 నుంచి 900 గర్భవతులు ఇక్కడ డెలివరీలు నిర్వహించబడుతుందన్నారు. ఈ విభాగంలో, మొదట ఒకటే యూనిట్ ఉండేది క్రమేనా నాలుగు యూనిట్లకు పెరిగి, ఇప్పుడు దాదాపు 12 మంది పీజీలు చదువుకోవడానికి అవకాశం లభించిందన్నారు. ప్రసూతి విభాగము నాణ్యమైన సేవలు అందించడం వల్ల ఈ విభాగానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చు లి(లక్ష్య)లి నాణ్యమైన ప్రమాణాలతో లేబర్ రూమ్ విభాగానికి గుర్తింపు లభించింది అన్నారు. ఈ విభాగంలో ఓటీ సేవలు ఇంతకు మునుపు, ప్రధాన థియేటర్ ఎమర్జెన్సీ థియేటర్లలో మాత్రమే ఉండేవి అన్నారు. కలెక్టర్ మినరల్ ఫండ్ 56 లక్షల నిధులతో బిల్డింగ్ కట్టగా, స్థానిక ఎంపీ తలారి రంగయ్య చొరవతో తన ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలను ఈ విభాగానికి ప్రత్యేకంగా ఓటికి సంబంధించిన పరికరాలు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షరన్ సోనియా, ప్రసూతి మరియు గర్భకోశ వ్యాధుల విభాగము ప్రొఫెసర్లు డాక్టర్ సంధ్య, డాక్టర్ ఆర్ సుచిత్ర, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ రేణుక, డాక్టర్ నిస్సార్, డాక్టర్ విజయలక్ష్మి,

కొత్త ఆలోచనలు ఆవిష్కరణలకు నాంది

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: కొత్త ఆలోచనలు ఆవిష్కరణలకు నాంది అని ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం జేఎన్టీయూ విశ్వవిద్యాలయ ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఆర్ట్స్, కల్చరల్ ఫెస్ట్–2023 ను ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్,ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, కన్వీనర్ మమత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వీసి, రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి స్వేచ్ఛతో తమలో ఉన్న కలను, సృజనాత్మకను, మేథో సంపదను దేశ అభ్యున్నతకు కృషి చేయాలని అన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉజ్వల భవితకు అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కో కన్వీనర్లు డాక్టర్ యం. అంకారావు, డాక్టర్ అరుణ, విశ్వవిద్యాలయం డైరెక్టర్లు, అనుబంధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్శిటీలో వేగంగా అభివృద్ధి పనులు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డికి వివరించిన కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: విజయవాడ ఏపీ సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం వివిధ విద్యా సంస్థలు/ ప్రాజెక్టుల్లో మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.గౌతమి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో వేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.

సెంట్రల్ ఇరిగేషన్ ఛానల్ ఏర్పాటుకు సంబంధించి నెలకొన్న సమస్యను పరిష్కరిస్తామని, ప్రహరీ నిర్మాణ పనులను మొదలుపెట్టామని చెప్పారు. యూనివర్సిటీకి విద్యుత్ సరఫరా చేసేందుకు 33 కెవి సబ్ స్టేషన్‌ను మంజూరు చేయనున్నట్లున చెప్పారు. వీసీలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హనుమాన్ కెనడి, సెంట్రల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ జి.రామిరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష్‌రావు, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, ఏపిఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఆర్డబ్ల్యూఎస్

ఉపాధికి భరోసా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ..

విశాలాంధ్ర–జెఎన్‌టియుఏ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపాధికి భరోసాను ఇస్తుందని అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో 8 వ జాతీయ సాంకేతిక సదస్సు ప్రెస్టో 2కె23 సదస్సును కళాశాల చైర్మన్ ఎం .అనంత రాముడు, డైరెక్టర్ రమేష్ నాయుడు, అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో వస్తున్న నైపుణ్యాలను అందిపుచ్చుకున్నప్పుడే ప్రతి విద్యార్థి విజయ ఫలాలను సాధించవచ్చు అన్నారు. నిరంతర శ్రద్ధ, అధ్యాపకుల బోధన అంశాలలోని మెలుకులను అధ్యయనం, భావ వ్యక్తీకరణ, స్నేహ తత్వం నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి అని అన్నారు. ప్రిన్సిపల్ రామ్మూర్తి, నైపుణ్య అభివృద్ధి డైరెక్టర్ ఎం సురేంద్ర నాయుడు, కంప్యూటర్ సైన్స్ విభాగధిపతి మురళీధర్, అధ్యాపక బృందం, విద్యార్థులు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, నవంబర్ 2023

ముదిగుబ్బ రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

రైల్ స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందించిన అఖిలపక్ష పార్టీలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో ముదిగుబ్బ పట్టణంలో ఉన్న స్థానిక రైల్వే స్టేషన్ మార్గాల గుండా ప్రతిరోజు, హైదరాబాద్ కి వెళ్లే పలు ఎక్స్ప్రెస్ రైళ్లను ముదిగుబ్బ రైల్వే స్టేషన్లో కూడా నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని,అఖిలపక్ష పార్టీ నాయకులు తరఫున ముదిగుబ్బ రైల్వే శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు, రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ములకలచెరువు తదితర చిన్న రైల్వే స్టేషన్ లో ఈ రైళ్లను ఆపుతుండగా, ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే పెద్ద మండలంగా పేరుగాంచడమే గాక ప్రయాణికుల అత్యధికంగా ఉండే ముదిగుబ్బ పట్టణంలో, హైదరాబాద్ వెళ్లే రైళ్లను ఆపకపోవడం విచారకరం అన్నారు. అదేవిధంగా ముదిగుబ్బ పట్టణం నుంచి హైదరాబాదుకు రైలు సౌకర్యం లేకపోవడం అంటే ఇప్పటినుంచి హైదరాబాద్ పోవడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కనుక రైల్వే శాఖ ఉన్నతాధికారులు తిరుపతి నుంచి ముదిగుబ్బ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే అమరావతి, సెవన్ హిల్స్ తదితర ఎక్స్ప్రెస్ రైళ్లను ముదిగుబ్బలో ఆపే విధంగా చర్యలు తీసుకొని, ఇక్కడ ప్రయాణికులకు తగిన సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు, రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ సంఘం అధ్యక్షుడు వెంగమేష్ చౌదరి, టిడిపి నాయకులు తుమ్మల సూరి, రాగి నాయుడు, వైయస్సార్ పార్టీ నాయకులు మల్ల గుండ్ల భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి,దాదావలి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల భద్రత సామాజిక బాధ్యత..

విశాలాంధ్ర-అగళి: బాలికల భద్రత సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ప్రధానంగా బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ రేణుక కామరాజు అర్‌డిటి ఆర్డీ మల్లికార్జున సూచించారు. స్థానిక కస్తూరిభా గాంధీబాలిక విద్యాలయంలో అర్.డి.టి, మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు అర్‌డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. అనంతరం చిన్నారుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆర్‌డి టి మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, ఎంపిపి రేణుక, మండల డిప్యూటీ తహసిల్దార్ సుబ్బారావు, మండల విద్యాధికారి చంద్ర శేఖర్ నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పాల్గొన్నారు. మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం మనందరి లక్ష్యం కావాలని అర్‌డిటి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలనకు ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలోను పాఠశాల, కళాశాలల్లో తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువుపై దృష్టిపెట్టి బాగా చదువుకొని మంచిపేరు తేవాలన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కలిసి పనిచేసి బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపుదామన్నారు. ఎంపీపీ రేణుక మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.డి.టి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ, ఏరియా టీం లీడర్ ఓబులేసు, మండల విద్యాధికారి చంద్ర శేఖర్ నాయుడు, కస్తుర్బ గాంధీ బాలిక విద్యాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, ఆర్‌డిటి సిబ్బంది పాల్గొన్నారు

ఉచిత కంటి రెటీనా పరీక్ష శిబిరం

రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి నరసింహులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చక్కర వ్యాధిగ్రస్తులకు ఉచిత కంటి రెటీనా పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్. ఎస్.నరసింహులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చక్కెర వ్యాధి వారోత్సవాలు సందర్భంగా చక్కెర వ్యాధిగ్రస్తులకు కంటిపట్ల చక్కటి ఆరోగ్యాన్ని పొందేందుకే ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్త పరీక్ష, రక్తపోటు పరీక్షలు, కంటి రెటీనా పరీక్షలు, మందులు కూడా ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. పేదప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా జరిగిన కవి సమ్మేళనం

గ్రంథాలయ అధికారిని. అంజలి సౌభాగ్యవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబుజగ్జీవన్ రామ్‌నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా కవి సమ్మేళనం నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి రిటైర్డ్ హెచ్‌ఎం. ముత్యాల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా 4వ రోజు పద్యాలు, గేయాలు, గ్రంథాలపై కవితను విద్యార్థులు ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయాన్ని వృధా చేయకుండా, పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు చంద్రయాన్ 2 గురించి చక్కగా వివరించడం అందరినీ ఆకట్టుకుంది. వ్యక్తిత్వపు పోటీలో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాలలో సభ్యత్వం పొందడానికి దాతల ద్వారా విరాళాలు కూడా సేకరిస్తామని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను ప్రతిఒక్కరూ హాజరై, విజయవంతం చేయాలని తెలిపారు. వ్యక్తిత్వపు పోటీలకు ముకుంద, శివ, గంగాధర్, జిలాన్ భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, శివమ్మ, గంగాధర్, పాఠకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే విద్యను సాధించగలుగుతాం

రాష్ట్ర పరిశీలకులు వై.వెంకటరెడ్డి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: సమష్టి కృషితోనే విద్యను సాధించగలుగుతామని రాష్ట్ర పరిశీలకులు వై.వెంకట్ రెడ్డి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లిప్ప శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని ఎల్సికేపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వారు ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డివిజన్ లెవెల్‌లో ఉన్న 12 మండలాల నుంచి 13 మంది హెడ్మాస్టర్లు,12 మంది ఎంఈఓ 1లు హాజరు కావడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్నది. శిక్షణా కార్యక్రమం ఎంఈఓ రాజేశ్వరి దేవి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు అన్ని విషయాలలో పూర్తి అవగాహన కల్పించినప్పుడే, వారికి విద్య లభించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, వీటిని పాఠశాలలోని హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని మంచి బోధనతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని తెలిపారు. హెడ్మాస్టర్లు తమ తమ పాఠశాలలో ఆరవ, ఏడవ, ఎనిమిదవ తరగతిలకు చదవడం, అర్థం చేసుకోవడం, చక్కగా రాయడం లాంటివి ప్రతి విద్యార్థులను పెంపొందింపచేయాలని తెలిపారు. ప్రతి హెడ్మాస్టరు పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్లినప్పుడే విద్యకు తగ్గ ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. ఈ లిప్ప ప్రోగ్రాం లో పాఠశాల అవసరాలను గుర్తించి,వీటిని ఏ విధంగా సేకరించాలి? ఏ విధంగా క్రోడీకరించాలి?అన్న అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలించిన జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్ల

విశాలాంధ్ర-ధర్మవరం: చిగిచెర్ల గ్రామంలో ఎర్రనల్లి దోమపోటుకు దెబ్బతిన్న వరి పొలాలను శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పొలాలను పరిశీలించారు. అనంతరం రైతుల ద్వారా పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత పరిస్థితుల కారణంగా ఎర్రని ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించామని, నెల్లి నివారణకు ఎకరాకు స్పైరో మోసిఫిన్ 200 ఎమ్మెల్ లేదా ఓ మైట్ 400 ఎంఎల్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే దోమపోటు ఉన్న పొలాలలో బుప్రోఫోసిన్ 320 ఎమ్మెఎల్ ఒక ఎకరాకు లేదా పై మెట్రో జైన్ 120 గ్రాములు ఎకరాకు లేదా ఫెక్షోలాన్ 110 ఎం.ఎల్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు భార్గవ్ తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి 10 కుటుంబాలు చేరిక..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 29వ వార్డు సుందరయ్య నగర్ సత్యసాయి నగర్ నుండి పదిమంది కుటుంబాలు శుక్రవారం జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. జనసేన పార్టీలో చేరిన రాజేష్, నారాయణస్వామి, నరేష్, సాకే ఓబులేష్, దిలీప్ కుమార్, కేద్రీనాథ్ గంటి మేరీ బాబులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పార్టీ పరంగా చేపట్టిన సిద్ధాంతాలు మాకు ఎంతగానో నచ్చడం వల్లనే వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

19న ఆర్యవైశ్య సంఘం సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ను ఎన్నుకోవడంలో భాగంగా ఈనెల 19వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు పుట్టపర్తిలోని శ్రీ వాసవి నివాసంలో నిర్వహించే సమావేశానికి ఆర్యవైశ్య సంఘం పట్టణ మండల అధ్యక్షులు సకాలంలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల రాంకుమార్ శుక్రవారం తెలిపారు. అనంతరం కలవల రాంకుమార్ నివాసం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్నికను నిర్వహించేందుకు ఆర్యవైశ మహాసభ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా అధ్యక్షులు ఎన్నికలు నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నిర్వహించే సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

సత్య సాయిబాబా జన్మదిన వేడుకలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం అయిన ప్రకటన విడుదల చేస్తూ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో రేపటి నుంచి ఎనిమిది రోజులపాటు సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు జరగనున్నాయన్నారు. దేశ విదేశాల నుంచి భక్తులతో పాటు వీఐపీలు వివిఐపీలు సైతం పుట్టపర్తికి రానున్న తరుణంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు వెచ్చించి బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేవారుమని నేడు ఆ పరిస్థితి ఎక్కడ గాని కనిపించలేదన్నారు. ప్రభుత్వానికి కరోనా సమయంలో ఆహారం కోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్టు రూ.50 కోట్ల సహాయం అందించినప్పటికీ జన్మదిన వేడుకలకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రపంచ మానవాళికి ఎన్నో సేవలు అందించిన సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. వేడుకలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వస్తున్నప్పటికీ రోడ్ల మరమ్మత్తులు, విద్యుత్ ఏర్పాట్లు, మంచినీటి సదుపాయాలు, వచ్చే భక్తుల సౌకర్యం హెల్ప్‌లైన్ సెంటర్లు ప్రభుత్వం నిర్వహించకపోవడంపై బాధాకరం అన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే ప్రజాభివృద్ధి..

డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-తాడిమర్రి: వైసీపీ ప్రభుత్వంతోనే ప్రజాభివృద్ధి జరుగుతుందని డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తున్నాడని, ఇందులో బడుగు బలహీన వర్గాల రైతులు కవులు రైతులు ప్రతిఒక్కరూ లబ్ధి పొందుతున్నారని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా అందరికీ సంక్షేమ పథకాలను కులమతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా సమ న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని 175కు 175 స్థానాల్లో తప్పక విజయం చేకూర్చుతుందని తెలిపారు.

లేపాక్షిలో కవి సమ్మేళనం..

విశాలాంధ్ర-లేపాక్షి: గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ గ్రంధాలయం లేపాక్షిలో శుక్రవారం ఉదయం కవి సమ్మేళనం నిర్వహించినట్టు గ్రంధాలయాధికారి జయసింహరాజు తెలిపారు. కార్యక్రమంలో చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, చెన్నక్రిష్ణ, భూతరాజు, సుజాత, శ్రీదేవి, పాటి, ఇలియాస్ పాల్గొన్నారు. శ్రీకృష్ణదేవరాయల అస్థానంలో అష్టదిగ్గజ కవులు అల్లసాని పెద్దన, నంది తిమ్మన, పింగళి సూరన, రామరాజుభూషణుడు, తెనాలి రామక్రిష్ణుడు, అయ్యలరాజు రామభద్రుడు. ధూర్జటి, మధయ్యగారి మల్లన రచించిన సాహిత్యాలను వివరించారు. అదేవిధంగా నన్నయ్య, తిక్కన, వేమన. డాక్టర్ సి.నారయణరెడ్డి గురించి వివరించారు.

మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న కుమార్(27) ఇంట్లో ఫ్యాన్‌కు గుర్తురేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బత్తలపల్లి పోలీసులు కథనం మేరకు మృతుని భార్య శిరీష రెండు నెలల క్రితం శిరీష తన భర్త మీద అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది. మనస్థాపం చెంది శుక్రవారం కుమార్ తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమార్ దంపతులకు సంతానం లేదు. కుమార్ కూలి పనులు చేసుకుని జీవనం పొందేవాడని పేర్కొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్య సాయి: ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ నెల 14 వ తేది నుండి 20 వ తేది వరకు జరుపుకోవడం జరుగుతుంది. జవహర్ లాల్ నెహ్రూ సహకార రంగానికి చేసిన కృషి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గుర్తుగా జరపడం జరుగుతుంది. ముదిగుబ్బ సంఘంలో ఏర్పాటు చేసిన సహకార వారోత్సవాలలో భాగంగా మాట్లాడిన వక్తలు సంఘాలు కేవలం క్రెడిట్ బిజినెస్ మాత్రమే కాకుండా నాన్ క్రెడిట్ బిజినెస్‌లు అయిన ఫర్టిలైజర్స్, పెస్టిసీడ్స్, విత్తాలు, గ్యాస్ ఏజన్సీలు ఏర్పాటు చేసుకొని సంఘము అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రభాకర్ నాయక్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, స్థానిక ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.గోపాల్, అసిస్టెంట్ మేనేజర్లు వెంకట రమణమ్మ కీర్తి సాగర్, ముదిగుబ్బ రాళ్ళ అనంతపురం సిఇఓలు శ్రీనివా సులు, మహేష్ బాబు, సంఘ సిబ్బంది వైకుంఠవాసరెడ్డి, మౌలాసాహెబ్ పాల్గొన్నారు.

డీఎల్‌ఆర్ కాలనీలో నీటి కొరత తీర్చండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని డిఎల్‌ఆర్ కాలనీలో గత 15 రోజులుగా బోరు వాటర్ రావడం లేదని నీటి కోసం కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు శుక్రవారం బిజెపి నాయకులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి యాదవ్ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండాకాలం రాకనే డిఎల్‌ఆర్ కాలనీలో నీటి కొరత ఉండడం దారుణమని, పట్టించుకోవలసిన అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన పద్ధతికాదని తెలిపారు. కాలనీవాసులతో ఓట్లు వేయించుకున్న నాయకులకు ఈ సమస్య కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీటి కొరత తీర్చాలని, లేకుంటే ధర్నాకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో 29వ వార్డు ఇన్చార్జి సరితాళ దస్తగిరి, పట్టణ రూరల్ మైనారిటీ అధ్యక్షులు నబి రసూల్, సయ్యద్ బాబా, గంధమనేని నారాయణస్వామి, సిద్దయ్యగుట హరి పాల్గొన్నారు.

26న యోగా కేంద్రం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో వనభోజనం..

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ ఆదిగురు ఉచిత యోగ కేంద్రం గురువు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కార్తీక వనభోజనా ఉత్సవ కార్యక్రమాన్ని బీ రే కేశవ తోటలో నిర్వహిస్తున్నట్లు గొర్ల నారాయణరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ ఈ వనభోజనా కార్యక్రమానికి హాజరై దిగ్విజయం చేయాలని కోరారు. తదుపరి కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 26వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి యోగా సాధకులు ముఖ్య అతిథులు పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్రంలో ప్రజాహక్కులు హరింపు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ ఓటు అనేది ప్రజల ప్రాథమిక హక్కు, కనీసం దాన్ని కూడా సద్వినియోగంచేసుకోనీయకుండా అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారనీ వైసీపి నాయకులపై మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలే ధ్యేయంగా చేసుకొని వాలంటీర్ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించుకుని ఫార్మ్ -8 ద్వారా స్థానిక వైసిపి నాయకులతో 5 నుండి 10 దాకా ఓట్లను తీసివేసే విధంగా కుట్రలు పడుతున్నారని ఆరోపించారు.

వచ్చే 24న పాఠశాల స్వర్ణోత్సవం

విశాలాంధ్ర-అగళి: మండలం లోని మదూడి ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 24న స్వర్ణోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మదూడి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సూర్య సూర్యనారా యణ రెడ్డి తెలిపారు. మధూడి ఉన్నత పాఠశాల ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 1981-82 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో జూబ్లీహిల్స్ వేడుకలను ఘనంగా పెద్దఎత్తున చేపట్టనునట్లు తెలిపారు. మదూడి పాఠశాలతోపాటు బిసి (హాస్టల్)వసతిగృహం అగళి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల భవనాల నిర్మాణాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సూర్యనారాయణ రెడ్డి నిర్మించిన విషయం తెలిసిందే.

గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం

విశాలాంధ్ర-బుక్కపట్నం: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ హుస్సేన్ భాష, లైబ్రేరియన్ వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన వకృత పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని. గ్రంథాలయాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అనంతరం వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిగా పద్మావత, ద్వితీయ బహుమతిగా భానుప్రియ, తృతీయ బహుమతిగా వైష్ణవి. వకృత్వ పోటీలనందు. పద్మావతి. ద్వితీయ బహుమతిగా కావేరి. తృతీయ బహుమతిగా పావని భానుప్రియలు ఎంపికయ్యారు. కార్యక్రమంలో. అధ్యాపక బృందం గంగరాజు. ఓబులేసు. రవికుమార్. ఓబయ్య పాల్గొన్నారు.

తెలుగు భాషపై ప్రావీణ్యత పెంచుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: తెలుగు భాషపై ప్రతిఒక్కరూ ప్రావీణ్యత పెంచుకోవాలని, గ్రంథాలయ అధికారి కే.జయరాం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శివయ్యచౌదరి తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో కవి సమ్మేళనను తెలుగు భాష సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష దేశంలోనే ఎంతో ప్రావీణ్యత కలిగిందన్నారు. భాషపై రచయితలు కవులు చేసిన సేవలు మరువలేని అన్నారు. ప్రతిఒక్కరూ వీరిని స్మరించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహర్, ఓబులేసు, సంజీవ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో భవననిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులుకూడా పక్కదారి పట్టించారాని, సంక్షేమ పథకాలలో కార్మికులకు అన్యాయం చేశారన్నారు. భవన నిర్మాకార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాంచి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక దొరక్కుండా చేయడంతో పనులు లేక భవన నిర్మాణ రంగం కుదేలైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వాలకు కార్మికులు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మికనాయకులు వెంకటేష్, నారాయణస్వామి, బాబు, ఆంజనేయులు, తిరుమలేష్, వెంకటేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి..

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్

విశాలాంధ్ర-ధర్మవరం: గరిణులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని మానవతా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నారాయణమూర్తి మాట్లాడుతూ మానవతా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి కార్యక్రమానికి దాతగా మానవతా సంస్థ ఉపాధ్యక్షులు ఇంకా చిన్నప్ప విరాళం ఇవ్వడం వారి దాతత్వానికి నిదర్శనం అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు వస్తే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకుంటూ క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ వైద్యుల చేత చేయించుకోవాలని, మంచి ఆలోచనతో ప్రశాంతమైన మనసుతో ఉండాలని, అప్పుడే సుఖ ప్రసవం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ మానవతా సంస్థ చేస్తున్న సేవలు మరుపురానివని, ఈ సేవా కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు వరంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో మానవతా సంస్థ కోశాధికారి కృష్ణయ్య, సహకార దర్శి మంజునాథ్, డైరెక్టర్లు వేణుగోపాల్, బి.రామకృష్ణ, సాయి ప్రసాద్, నాగభూషణం,చంద్రశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి భవిష్యత్తు ..

శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్ బాషా

ఘనంగా ఫ్రెషర్స్ డే .. ఆడిపాడిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తును ఇస్తుందని శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్ భాషా, అధ్యక్షులు పోలా ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఫంక్షన్ హాల్లో డిగ్రీ నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చాంద్ బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోనే ప్రథమ స్థానంలో ఉన్న కళాశాల పేరును, నూతన విద్యార్థులు నిలబెట్టాలని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత మీ ఉన్నతిని కోరుకునే వారు మీ అధ్యాపకులునని, వారిని కూడా గౌరవించినప్పుడే చదువుకు విలువ పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంచి నడవడికతో, ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని, జీవితంలో మంచి మార్గంలో వెళుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులకు దిశా, నిర్దేశం చేయడానికి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అన్ని వేళలలో, మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తదుపరి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు బండ్లపల్లి రంగనాథ్, డాక్టర్ సుబ్బారావు, రమణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.